నమస్తే తెలంగాణ
నిజామాబాద్, శుక్రవారం 20 సెప్టెంబర్ 2024
FRIDAY, SEPTEMBER 20, 2024

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

- కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని రైతుల డిమాండ్
- పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరిక

గాంధారిలో పోలీసులు అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు

గాంధారి/లింగంపేట/కామారెడ్డి/బాన్సువాడ/బీబీపేట్/మాచారెడ్డి/నస్రుల్లాబాద్/బిచ్కుంద/రామారెడ్డి/భిక్కనూరు, సెప్టెంబ ర్ 19: రుణమాఫీ కాని రైతులు ప్రజా భవన్ ముట్టడికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా తరలిరావాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా నుంచి పలువురు బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ తరలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలన్నారు. లేదంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. గాంధారిలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రెడ్డి రాజు, మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు సయ్యద్ ముస్తాఫా, నాయకులు దుర్గం శివాజీ, జింగురు సురేశ్, తూర్పు సంతోష్‌ను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. లింగంపేటలో బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు సుప్పాల సందీప్‌తో పా టు నాయకుడు పర్వయ్యను పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్, నాయకులు భూంరెడ్డి, గెరిగంటి లక్ష్మీనారాయణ, అన్నారం నరేశ్‌రెడ్డిని అరెస్టు చేశారు. బాన్సువాడలో బీఆర్ఎస్ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, చాకలి సాయిలు తోపాటు తదితర నాయకులు ఉన్నారు. బీబీపేట్‌లో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, ఎంపీపీ బాలమణి, బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాచారెడ్డిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం, మాజీ సర్పంచ్‌లు హంజీనాయక్, హేమ్లానాయక్ ఉన్నారు. నస్రుల్లాబాద్, బిచ్కుంద గ్రామాల బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నాల్చర్ శ్రీనివాస్, నాయకులు హన్మాండ్లు, గణేశ్ గౌండ, శ్రీను, నర్సింహులు గౌడ్, సాయిలు ఉన్నారు. రామారెడ్డిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రంగు రవీందర్‌తోపాటు రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ గురజాల నారాయణరెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, రాజేందర్, భిక్కనూరులో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

బాన్సువాడ పోలీస్‌స్టేషన్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్..

బీబీపేటలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్..

బిచ్కుందలో..

లింగంపేటలో బీఆర్ఎస్ నాయకులు

రామారెడ్డిలో..

నస్రుల్లాబాద్‌లో..

భిక్కనూరులో..

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మాట్లాడుతున్న వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, సెప్టెంబర్ 19 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడలోని శ్రీనివాస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషక మాసం, ఇంటింట పోషణ సంబురాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ తో కలిసి పాల్గొన్నారు. స్త్రీ శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాళ్లను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. మహిళలకు సీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బావయ్య, సీడీపీవో సౌభాగ్య, నాయకులు డాక్టర్ అంజిరెడ్డి, ఎజాస్, సూపర్‌వైజర్లు షెహనాజ్, వాణి, రేణుక, రాజేశ్వరి, నిర్మల, మాధురి, సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు కాపాడాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 19 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల్లో ప్రైవేట్ విద్యా సంస్థ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిందని, ఇందుకు నిరసనగా గురువారం విద్యార్థి సంఘ నాయకులు కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాల భూములకు కస్టోడియన్‌గా ఉన్న ప్రిన్సిపాల్ స్పందించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కళాశాల భూముల జోలికి వస్తే తదుపరి చర్యలకు బాధ్యులు అవుతారని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్, టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్, భరత్, ఫణి, రాహుల్, ప్రియాంక, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

తాడ్కోల్ గ్రామంలో శ్రమదానం

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 19 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో గురువారం శ్రమదాన కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. పల్లె దవాఖాన, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాలల వద్ద శ్రమదానం నిర్వహించి రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, ఆరోగ్య సిబ్బంది రాంచందర్, తిరుమలేశ్, కల్పన, కవిత, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం తనిఖీ

భిక్కనూరు, సెప్టెంబర్ 19 : మండలంలోని బస్వాపూర్ గ్రామంలో కొనసాగుతున్న పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలకు టీకాలు వేశారు. పశువులకు సోకే వ్యాధులపై పాడి రైతులు నిర్లక్ష్యం చేయవద్దని, గాలికుంటు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ : ఇద్దరికి గాయాలు

నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 19 : నస్రుల్లాబాద్ అటవీ ప్రాంతంలోని బోధన్-బాన్సువాడ ప్రధాన రహదారిపై గురువారం ముందు వెళ్తున్న కారును బైక్ వెనక నుంచి ఢీకొంది. దీంతో నిజామాబాద్ జిల్లా ముత్తకుంట గ్రామానికి చెందిన స్వరాజ్ గౌడ్, తన స్నేహితుడికి స్వల్ప గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో బాన్సువాడ దవాఖానకు తరలించారు.

బోరు ప్రారంభం

కామారెడ్డి, సెప్టెంబర్ 19 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ 9వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ గురువారం బోరును ప్రారంభించారు. కాలనీ వాసులు నీటి సమస్యను దృష్టికి తీసుకురావడంతో బోరును వేయించామన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సుగుణ, శివకృష్ణ మూర్తి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బాన్సువాడ పట్టణ, రూరల్ సీఐలు బదిలీ

అశోక్

సాజిద్

బాన్సువాడ, సెప్టెంబర్ 19 : బాన్సువాడ పట్టణ, రూరల్ సీఐలు బదిలీ అయ్యారు. బాన్సువాడ పట్టణ సీఐ కృష్ణ, రూరల్ సీఐ సత్యనారాయణ గౌడ్‌ను బదిలీ చేస్తూ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరిద్దరిని ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇక బాన్సువాడ పట్టణ సీఐగా అశోక్, రూరల్ సీఐగా ఇంటలిజెన్స్ విభాగంలో పని చేస్తున్న సాజిద్ బదిలీపై రాన్నున్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 19 : బాన్సువాడ మండలం కొత్తాబాది గ్రామంలోని ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు హావర్లీ ప్రాతిపదికన బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కమల్ కిశోర్ గురువారం తెలిపారు. పీజీటీ విభాగంలో మ్యాథ్స్, ఎకనామిక్స్, సివిక్స్, ఇంగ్లిష్, జువాలజీ, టీజీటీలో ఇంగ్లిష్, మ్యాథ్స్, సోషల్ సబ్జెక్టులు ఖాళీలుగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పీజీటీకి పీజీతో పాటు బీఎడ్ ఉండాలన్నారు. టీజీటీకి దరఖాస్తు చేసుకునే వారు పీజీ, బీఎడ్‌తో పాటు టెట్ అర్హత సాధించి ఉండాలని తెలిపారు.

మురికి కాల్వల్లో పూడిక తొలగింపు

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 19 : బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గురువారం గ్రామంలో మురికి నీరు, పూడికతో నిండిపోయిన మురికి కాల్వలను పంచాయతీ కార్మికులు శుభ్రం చేస్తున్నారు. మురికి నీరు నిల్వ ఉండకుండా కాల్వల్లో పేరుకపోయిన పూడికను తొలగించారు. పూడికతీత పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్ పరిశీలించారు. దోమల నివారణకు గ్రామంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

హోటల్‌లో అధికారుల తనిఖీ

బాన్సువాడ, సెప్టెంబర్ 19 : పట్టణంలోని స్వాగత్ హోటల్‌లో భోజనం చేసిన ఓ కస్టమర్ కుళ్లిన ఆహార పదార్థాలు ఉన్నాయని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి సిబ్బందితో కలిసి హోటల్‌లో తనిఖీలు నిర్వహించారు. హోటల్‌లో ఎటువంటి కుళ్లిన ఆహార పదార్థాలు దొరుకలేదని తెలిపారు. హోటల్‌లో సిబ్బందికి హెర్ క్యాప్స్, హ్యాండ్ గ్లౌస్‌లు వాడాలని సూచించారు. కల్తీ ఆహారం, కుళ్లిన పదార్థాలు విక్రయించిన హోటళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది హన్మాండ్లు, సతీశ్, రోహిత్ ఉన్నారు.

ముసాయిదా జాబితాలో తప్పులు రావొద్దు

జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు

గోపాల్‌పేట గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 19: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సిద్ధం చేస్తున్న ఓటరు ముసాయిదా జాబితాలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) శ్రీనివాస్‌రావు అన్నారు. మండల కేంద్రం గోపాల్‌పేట గ్రామ పంచాయతీని గురువారం ఆయన సందర్శించారు. గ్రామ పంచాయతీలో ప్రదర్శిస్తున్న ఓటరు జాబితాను పరిశీలించారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. చేపడుతున్న పనుల వివరాలను పంచాయతీ కార్యదర్శి కిష్టయ్యను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గోలిలింగాల, రాఘవపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎంపీడీవో ప్రభాకర్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలో నియమిస్తామని డీపీవో తెలిపారు. అనంతరం గోపాల్‌పేట ఉన్నత పాఠశాలను సందర్శించి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. హైస్కూల్ హెచ్ఎం వెంకట్‌రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన..

లింగంపేట, సెప్టెంబర్19: లింగంపేటలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను డీపీవో శ్రీనివాస్‌రావు పరిశీలించారు. స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం రామాలయాన్ని సందర్శించారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. డీపీవోవెంట ఎంపీవో మలహరి, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిలో నేడు మెగా రక్తదాన శిబిరం

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 19: ఎల్లారెడ్డిలో నేడు(శుక్రవారం) మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు బీజేపీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని రక్తదాన శిబిరం, హెల్త్‌క్యాంప్, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **Mohammed Gous S/o Mohammed Kashim Saab**, Age 47 Yrs, Occ:Business, R/o H.No.3-69, Khandeballur (V) Jukkal (M), Kamareddy (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.27 admeasuring 08' X 33' fts equal to 264 Sq.fts or say 29.33 Sq.Yds and Open Plot No.28 admeasuring 33' X 33' fts equal to 1089 Sq.fts or say 121 Sq.Yds total two plots **admeasuring 150.33 Sq.Yds** comprised under Sy No.1082/ఆ situated at Bichkunda Village of Bichkunda Mandal, Kamareddy District, within the limits of Gram Panchayat Bichkunda, under the jurisdiction of Regn. Sub Dist Bichkunda and Dist.Regn. Nizamabad (Within one boundary) **Bounded as below: East :** 18' feets wide road **West :** Open Plot No.34 and 15 feets wide Road, **North :** Remaining part of Plot No.27 Dhandi Venkataramana, **South :** House of Habeeb in Plot No.29

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

వెంటనే కావలెను

★అనఘా లక్ష్మి షాపింగ్‌మాల్‌లో పర్మినెంట్‌గా పనిచేయుటకు 1) సూపర్వైజర్స్ (M/F) అర్హత: డిగ్రీ, 2) అనుభవం గల ఎలక్ట్రీషియన్ అర్హత: (డిప్లమా ఎలక్ట్రీషన్) & 3) కంప్యూటర్ ఆపరేటర్ (M/F) అర్హత: ఇంటర్/డిగ్రీ, ఆసక్తి గలవారు వెంటనే ID ప్రూఫ్, ఫోటోతో నేరుగా సంప్ర||: అనఘా షాపింగ్ మాల్, R.P రోడ్, NZB.
NTZ-334454

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

నిజాంసాగర్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ భిక్షపతి

నాగిరెడ్డిపేట/ నిజాంసాగర్/ లింగంపేట, సెప్టెంబర్ 19: ఓటరు జాబితాపై పలు రాజకీయ పార్టీల నాయకులతో నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకర్ గురువారం సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో తప్పులను సరిచేసుకునేందుకు ఈనెల 21వ తేదీ వరకు అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో తహసీల్దార్ భిక్షపతి ఆయా పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. అర్హులందరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకునేలా చూడాలని నాయకులకు సూచించారు. ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో అనిత తదితరులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని లింగంపేట ఎంపీడీవో నరేశ్ అఖిల పక్ష నాయకులకు సూచించారు. సమావేశంలో ఎంపీవో మలహరి, సూపరింటెండెంట్ పవన్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అవరోధాలను అధిగమిస్తేనే లక్ష్యాలను చేరుకుంటాం

రామారెడ్డిలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రమణ

రామారెడ్డి, సెప్టెంబర్ 19: అవరోధాలను అధిగమిస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని న్యూరో సైకియాటిస్టు డాక్టర్ రమణ విద్యార్థులకు సూచించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం మానసిక ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఒత్తిడి లోను కాకుండా అధ్యాపకుల సూచనలు పాటించాలన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని, సెల్‌ఫోన్‌ను సమాచారం కోసం మాత్రమే వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేశ్, సోషల్ వర్కర్ వంగ రాహుల్‌కుమార్, కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణతోపాటు జార్జ్, రమేశ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి జడ్పీహెచ్ఎస్‌లో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారులు

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన..

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 15: ఎల్లారెడ్డిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఐవీ ఎలా వ్యాపిస్తుంది..? హెచ్ఐవీ సోకిన వారికి అందిస్తున్న వైద్య సేవలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసీటీసీ కౌన్సెలర్ గోపాల్ విద్యార్థులకు వివరించారు. కౌమారదశలో వచ్చే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, బర్డ్ ఆర్గనైజేషన్ సిబ్బంది సాయిబాబు, విజయ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిముల ర్యాలీ

లింగంపేట, సెప్టెంబర్19: మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా లింగంపేటలో ముస్లిములు గురువారం ర్యాలీ తీశారు. లింగంపేట జామియా మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా ఖాద్రియా మసీదు వరకు చేరుకున్నది. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మౌలాన్ అబుల్ హసన్ భక్తి ప్రవచనాలు వినిపించారు. ఎల్లారెడ్డి సీఐ రవీందర్, లింగంపేట ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రెండు గ్రామాల్లో కార్యవర్గాలు ఎన్నిక


లింగంపల్లి గ్రామ భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గ సభ్యులు

లింగంపేట, సెప్టెంబర్ 19: మండలంలోని లింగంపల్లి, సురాయిపల్లి గ్రామాల్లో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గాలను ఎన్నుకున్నట్లు కామారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. లింగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చౌడం నారాయణ, ఉపాధ్యక్షుడిగా చాకలి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా హరీశ్ ఎన్నికయ్యారని తెలిపారు. సురాయిపల్లి గ్రామ అధ్యక్షుడిగా కాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కోల పెద్దరాజు, ప్రధాన కార్యదర్శిగా రమావత్ జీల్యాను ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరితోపాటు పలువురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారని అన్నారు.

మూత్రశాలగా మారిన తరగతి గది

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 19: తరగతి గదిలో మూత్ర విసర్జన చేస్తున్న ఘటన మండలంలోని మల్లయ్యపల్లి ప్రాథమిక పాఠశాలలో వెలుగుచూసింది. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో రెండు తరగతి గదులు, 31 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాల కొనసాగుతున్నది. పాఠశాలలోని ఓ తరగతి గది కిటికీలో నుంచి బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మూత్ర విసర్జన చేశారు. గురువారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆ గదిలో కూర్చోలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం కూడా ఇలాగే జరిగిందని, స్థానిక నాయకులకు, గ్రామ పెద్దలకు చెప్పినా పట్టించుకోలేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మోడల్ స్కూల్ సందర్శన

నిజాంసాగర్, సెప్టెంబర్ 19: మండలంలోని అచ్చంపేట్ మోడల్ స్కూల్‌ను ఎంపీడీవో గంగాధర్ గురువారం సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, ఉపాధ్యాయుడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు గడువు పొడిగింపు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 19: జవహర్ నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు గడువును ఈనెల 23వ తేదీ వరకు పొడిగించినట్లు మండల విద్యాధికారి వెంకటేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు www.navodaya.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం

గాంధారి, సెప్టెంబర్ 19: మండలంలోని సీతాయిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించారు. పంచాయతీ కార్యదర్శి భరద్వాజ్, ప్రధానోపాధ్యాయుడు తేజ, ఐకేపీ సీసీ రాజయ్య, ఉపాధ్యాయుడు సాయిలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు సాయవ్వ, ఐకేపీ వీవో గౌస్‌ఖాన్, అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ

లింగంపేట, సెప్టెంబర్19: మండలంలోని బాయంపల్లి గ్రామంలో రుణమాఫీ కాని రైతుల వివరాలను గురువారం సేకరించినట్లు మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. రేషన్ కార్డు లేకపోవడంతో రుణ మాఫీ కాని రైతుల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నామని అన్నారు. రుణమాఫీ కాని రైతులు పట్టదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, కుటుంబసభ్యుల వివరాలు, ఫొటో తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

టీపీసీసీ చీఫ్‌ను కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే

మద్నూర్/నిజాంసాగర్, సెప్టెంబర్19: టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా పర్యటన ముగించుకొని నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహ్మద్‌నగర్, మద్నూర్ మండల నాయకులు నర్సింగ్‌రావుపల్లి చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

లింగంపేట/ నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. లింగంపేట మండలంలోని పర్మళ్ల, శెట్పల్లి సంగారెడ్డి, నాగిరెడ్డిపేట మండలంలోని వెంకంపల్లి, మాటూర్, అక్కంపల్లి, తాండూర్ గ్రామాల్లో కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు.

28న లోక్ అదాలత్

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 19: కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై మహేశ్ అన్నారు. ఎల్లారెడ్డి పోలీసుస్టేషన్‌లో ఆయన గురువారం మాట్లాడారు. ఈనెల 28న ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు.

మోతెలో ఉచిత పశువైద్య శిబిరం

చికిత్స చేస్తున్న వెటర్నరీ సిబ్బంది

లింగంపేట, సెప్టెంబర్ 19: మండలంలోని మోతె గ్రామంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 80 సంకర జాతి ఆవులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, పది ఆవులకు కృత్రిమ గర్భధారణ చేశారు. అనంతరం బదిలీపై వెళ్తున్న పశువైద్యాధికారి రవికుమార్‌కు శాలువా కప్పి సన్మానించారు. విజయ డెయిరీ చైర్మన్ భూమారెడ్డి, పశు వైద్యాధికారులు రమేశ్, రవి కుమార్, రవికిరణ్, వెటర్నరీ అసిస్టెంట్ రవి కుమార్, గోపాలమిత్రలు మహ్మద్, ఎజాజ్, మల్లయ్య, శివలాల్, నిస్సార్, రాజు పాల్గొన్నారు.